(15)

# సుడిగాలిలోని దీపం

రచన : శ్రీమతి ఆర్. వసంత

ఆ రోజు శుక్రవారం. మధ్యాహ్నము రాధాదేవి నూతన దంపతులైన గోపిబాబుకు, గౌరికి తన ఇంటి మందు విందులకు ఆహ్వానించింది. మరియు తన దగ్గరనే ఎల్లప్పుడూ వుండాలని తన ఇంటి ప్రక్కనే, అద్దె యిల్లు తీసి వారిని కాపురం పెట్టింది.

గౌరికూడ తల్లి లేని తనకు, ఆ లోటు తీరిందనే భావంతో, రాధాదేవిని తన తల్లిగా మనసులోనే నిలుపుకొన్నది.

డైనింగ్ టేబుల్ మీద, స్వీట్స్‌తో నిండి వుంది. దంపతులు యిరువురిని కూర్చొనబెట్టి, తానే వారికి వడ్డించ సాగింది.

'బాబూ ! ఈ స్వీట్సు మీ రిరువురు అంతా తినాలి.' అంటూ వడ్డించ సాగింది.

కాని గౌరి 'అమ్మా ! మీ ప్రేమను, అభిమానాన్ని ఎంతైనా పంచుకొంటూము. కాని, యీ పిండి వంటలు ఎంత అని తినగలము ?' అన్నది.

గోపిబాబు 'అక్కా ! మీరు మాతో పాటు భోజనం చెయ్యాలి ! సీతాలు వడ్డిస్తుంది.' అని బలవంతాన వారితో బాటు కూర్చున్నది.

ముగ్గురూ భోజనాలు అయిన తర్వాత సోఫాలో గౌరి, గోపిబాబు కూర్చొని వుండగా, రాధాదేవి గదిలో ఒక పళ్ళెంలో పట్టుచీర, పండ్లు పసుపు కుంకుమం వుంచి, గౌరికి అందించింది. గౌరి 'ఎందుకమ్మా, యివి అన్నీ ?' అంటూ వుండగా—

రాధాదేవి 'మాట్లాడకుండా తీసుకోవాలి. మీ అమ్మ మీకు యిచ్చే పసుపు కుంకుమం, పట్టుచీర తీసుకోవాలి.' అనగా - మాట్లాడకుండా తీసుకొన్నది గౌరి.

గోపిబాబుకు పేంటు, షర్టు, తాంబూలం, పండ్లు పెట్టి అందించింది. బాబు అక్క మనసు బాధ పడకూడదని తామ తీసుకొన్నాడు.

'మీ రిరువురు క్రొత్తబట్టలు మార్చుకొని రండి. చూడాలని వుంది !' అన్నది రాధాదేవి. వా రిరువురు మాట్లాడకుండా గదిలోనికి వెళ్ళారు.

మరో పది నిముషాల్లో యిరువురూ బట్టలు వేసుకొని వస్తూవుండగా ఆ దంపతులు సాక్షాత్తు దేవతలలాగా ఉండటం చూచి, అలాగా నిలబడి పోయింది రాధాదేవి.

గౌరి 'అమ్మా....అమ్మా !' అని భుజం పట్టి వూపుతూ వుంటే—

'హుం....హుం !' అని యీ లోకానికి వచ్చింది రాధ.

గౌరి 'మీ చల్లని మనసుతో మమ్మల్ని ఆశీర్వదించండి.' అని యిరువురూ నమస్కరించారు.

రాధాదేవి ఆనందంతో కన్నీళ్ళు కారుస్తూ 'చల్లగా చిలుకా గోరింకల్లాగా సంతోషంగా వుండాలి'! అని చెప్తూ వారిని లేవదీసి చెరొక పక్కగా తన చేతులతో కౌగలించుకొని కన్నీళ్ళు కార్చింది.

రెండు నిముషాలు తర్వాత 'అమ్మా....రాధా ! గోపికి ఈ అక్క వుందే కాని, నన్ను ఏదీ అడుగడు. మీ యిరువురి సౌఖ్యం కోరి, యీ పుస్తకం తీసుకో !' అందించింది. గౌరి దాన్ని తీసి లోన చూడగా, అది బ్యాంకు పాస్ బుక్. అందు పది వేలు వ్రాసి వుంది.

'కాదనకమ్మా, నీ తల్లిగా నీకు యిచ్చేది !' అంటూ వుండగా—

గౌరి 'అమ్మా ! మీరు మా ప్రేమకు వెల కడుతున్నారా ? వద్దమ్మా వద్దు. మీ మనసులో మాకు చోటువుంటే చాలు !' అని కౌగలించుకొని ఏడ్చింది.

ఆ మాటలు విన్న రాధాదేవి వారిని సముదాయిస్తూ తట్టి, 'పిచ్చిదానా ! నాకు మాత్రం ఎవరున్నారు చెప్పు. నాకు నా అనేవాళ్ళు లేరు. నా జీవితమే అడవిలో కాచిన వెన్నెలలాగ మారింది. ఎక్కడో ప్రయాణించే నా జీవితానికి, మీ రిరువురు ఆశా కిరణాలుగా కనిపించారు. మీకు కాక ఇంకెవరికి చేస్తాను చెప్పు. ఒకవేళ నా జీవితంలో మీకు ఏమి చేయకుండా పోతానేమో ? కావున మీరు యీ చిరు సహాయం తీసుకోవాలి !' అన్నది.

గౌరి కౌగలించుకొని 'అమ్మా....అమ్మా !' అని బాధ పడుతూ విధి లేక అంగీకరించింది.

గోపివైపు తిరిగి 'బాబూ ! రక్తం పంచుక పుట్టక పోయినా, నా కూతురు గౌరికి ఏ కష్టం లేకుండా చూడాలి !' అనగా—

బపితావారి . . .
ప్రత్యేక తయారింపులు
• సీఫోర్, • చూస్త్రీ,
• రావ్ టూ, • సెలెక్ట్ ఒన్
• దట్ సెలెక్షన్.
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.
——తయారించువారు :——
Phone : 22909
**BAPITHA KNITTERS**
Lakshmi Nagar, Tirupur - 638 602.

'అలాగే? మీరు ప్రసాదించిన యీ జీవితం, మీ మాట ప్రకారం నడచుకొంటాను !' అన్నాడు.

ఇంతలో ఒక అతను వచ్చి 'అమ్మగారూ, మీరు చెప్పిన ప్రకారం తీసుక వచ్చానమ్మా !' అని అంటూ వుండగా—

రాధాదేవి 'గోపీ, గౌరీ రండి !' అని యింటి బయటకు వచ్చారు.

రాధాదేవి గోపివైపు తిరిగి 'బాబూ ! నీవు నా తమ్ముడివి. ఇంక ఎన్నాళ్ళు బస్సులోనూ, సైకిల్లోనూ ఆఫీసుకు వస్తావు. నీ అక్క ఈ స్కూటరును ప్రెజంట్ చేస్తుంది. ఆఫీసు వదలిన పది నిముషాల్లో నా కూతురి ముందు వుండాలి !' అని గౌరి ముఖం చూచింది. గౌరి సిగ్గుతో తల వంచింది.

గోపిబాబు 'ఎందుకు అక్కా ! నాకు యిందులో వెళ్ళాలని యిష్టం లేదు !' అని తీసుకోవడానికి నిరాకరించాడు.

రాధాదేవి 'నాకు యిష్టంగా వుంది బాబూ ! నీవు, గౌరి ఇందులో కూర్చొని తిరుగుతూ వుంటే చూడాలని ఏ తల్లి ఇష్టపడదు చెప్పు. అయినా గౌరి బాధ పడకూడదు. ఆఫీసు తర్వాత యింటికి త్వరగా రావాలని యిలా చేశాను !' అని బాధతో అంటూ వుంటే గోపిబాబు చూడలేక—

'అలాగే అక్కా !' అని స్కూటరు తాళం తీసుకొన్నాడు.

వచ్చిన వ్యక్తి 'నే వెళ్ళొస్తానమ్మా !' అని వెళ్ళిపోయాడు.

రాధాదేవి 'అమ్మా.... ధా ! గోపీ ! మీరు యీ స్కూటరులో మేటినీకి వెళ్ళ రండి. రాత్రికి భోజనానికి ఇక్కడ వచ్చేయండి !' అన్నది.

బదులు మాట్లాడకుండా గోపిబాబు వెనక స్కూటరులో కూర్చొన్నది. గోపి స్టార్ట్ చేసి బయలుదేరాడు. ఇరువురూ చెయ్యి వూపుతూ వుంటే రాధాదేవి తాను చేతులు వూపుతూ వీడ్కోలు చెప్పింది.

అలాగా వాళ్ళు వెళుతూ వుంటే కనుమరుగు అయ్యేంత వరకు నిలబడి చూస్తూ వుండసాగింది రాధాదేవి.

రాధాదేవి తన కూతురు, అల్లుడు చిలుకా గోరింకల్లాగా సినిమాకు వెళ్ళుతూ వుండాలని, ఇంకా వారికి ఏ కష్టం లేకుండా వుండాలని, మనసులో ఎన్నో ఆలోచనలు చేసుకొంటూ అలాగే నిలబడి చూస్తూ వుండిపోయింది. అలాగే ఎంతసేపు నిలిచిందో తనకే తెలియదు.

సీతాలు 'అమ్మా ! వాళ్ళు వెళ్ళిపోయి చాలా సేపు అయింది !' అంటూ వుండగా రాధాదేవి యీ లోకానికి వచ్చి కన్నీళ్ళు తుడుచుకొంటూ ఇంటిలోనికి వెళ్ళింది.

[ఇంకా వుంది]

Phone : 63835. P. P. 73508



మీ....
ప్రెస్సుకు కావలసిన షారిన్, మరియు నేపా న్యూస్‌ప్రింట్ పేపర్లు మావద్ద అన్ని సైజులలోనూ అతి తక్కువ ధరలో ఎల్లప్పుడూ దొరకును. మేము షారిన్ మరియు తెల్ల కాగితముల రీలును, రీముగా కత్తిరించి ఎక్కువ పేపరు వేస్టుకాకుండా ఎక్కువ రీములు అందిస్తాము.

——వివరములకు :——

KAMADHENU
PAPER AGENCIES
1.1-152. Vidyadharapuram,
VIJAYAWADA.520 012

Branch :
1-1-152: Hyderabad Rd.
Vidyadharapuram
VIJAYAWADA-520 012